# రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేయండి

- ప్రయాణికులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలి







**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో( డిడి9వార్త న్యూస్) :** జిల్లా కేంద్రానికి విచ్చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సికింద్రాబాద్ సంజయ్ కుమార్ శ్రీవస్తావా మరియు నాందేడ్ డివిజన్ మేనేజర్ శ్రీ ప్రదీప్ కాంబ్లె ఆదిలాబాద్ జిల్లా కు విచ్చేసిన సందర్భంగా స్థానిక శాసన సభ్యులు పాయల్ శంకర్, దక్షిణ మధ్య రైల్వే బోర్డ్ సభ్యులు బొసారే గణేష్ పాటిల్ పుష్ప గుచ్చ లతో ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ రైల్వే స్టేషన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కోరుతూ అధికారులకు వినతి పత్రం అందజేశారుఆదిలాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధిపై అధికారులకు ఆదిలాబాద్ రైల్వే స్టేషన్‌ను ఆధునీకరించి, ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని రైల్వే ఉన్న తాధికారులకు వినతి పత్రం సమర్పించారు. జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్ నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నా, అందుకు తగ్గట్టుగా స్టేషన్‌లో వసతులు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వినతి పత్రంలోని ప్రధాన అంశాలు కొత్త రైళ్ల ఏర్పాటు: ఆదిలాబాద్ నుండి హైదరాబాద్, విజయవాడ మరియు ముంబై వంటి నగరాలకు నేరుగా మరిన్ని రైళ్లను నడపాలి. ప్లాట్‌ఫారమ్ విస్తరణ: పెరుగుతున్న రద్దీ దృష్ట్యా ప్లాట్‌ఫారమ్‌ల పొడవును పెంచి, అధునాతన షెడ్లను ఏర్పాటు చేయాలి.లిఫ్ట్ మరియు ఎస్క లేటర్ సౌకర్యం: వృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం స్టేషన్‌లో లిఫ్టులు మరియు ఎస్కలేటర్లను అందుబాటులోకి తీసుకురావాలి. శుభ్రత మరియు తాగునీరు: ప్లాట్‌ఫారమ్‌లపై నిరంతరం శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. వినతి పత్రాన్ని స్వీకరించిన రైల్వే అధికారులు స్పందిస్తూ.. ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఆదిలాబాద్ స్టేషన్ అభివృద్ధికి తగిన నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# అవార్డు గ్రహీతకు సన్మానం



**ఆదిలాబాద్ జిల్లా బోథ్ (డిడి9 వార్త న్యూస్) :**సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సి.వి.రమణ యంగ్ జీనియస్ అవార్డు కార్యక్రమంలో భాగంగా బోథ్ పట్టణానికి చెందిన నాగభూషణం మెమోరియల్ స్కూల్ కు చిత్రాలయ పురస్కార్ బెస్ట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ అవార్డు ను నాగభూషణం మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ కొంబత్తుల కిషోర్ కు హైదరాబాద్ రవీంద్రభారతి లో ప్రముఖ సినీ నటుడు శ్రీకాంత్ మరియు శివాజీ రాజ చేతుల మీదుగా అవార్డు అందజేసిన శుభ సందర్భంగా బోథ్ పట్టణ గ్రామ సర్పంచ్ కురుమే అన్నపూర్ణ మహేందర్, నక్కలవాడ గ్రామ సర్పంచ్ నవీన్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మేరుగు భోజన్న, బారే నాగేందర్, బొజ్జ సాయన్న, రమేష్ రాథోడ్, రమేష్ మర్లపల్లి ఉపసర్పంచ్, మరియు బోథ్ వ్యాపారస్తులు దోర రమేష్, కట్కూరి గంగాధర్, బీరం చంద్రమోహన్, జూకుంట సదాశివ్ , సామల లక్ష్మీనారాయణ, మాసశీ అనిల్ కుమార్ కలిసి శాలువాతో సన్మానించి నాగభూషణం మెమోరియల్ పాఠశాల యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# ప్రజా పథకాల అమలులో నిర్లక్ష్యం వద్దు

- ఉపాధి హామీ లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలి
- పంచాయతీ కార్యదర్శుల సమీక్షలో అధికారుల ఆదేశం



**బోధన్, నిజామాబాద్ జిల్లా, 05ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావాలని, ఇందులో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని అధికారుల సమీక్షా సమావేశం సూచించారు. గురువారం బోధన్ మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో ఉమ్మడి మండలాల పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇసుక సరఫరా వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పని దినాల లక్ష్యాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలం దృష్ట్యా కూలీల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులపై కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు. లబ్ధిదారుల ఎంపిక, జియో ట్యాగింగ్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని సూచించారు. అదేవిధంగా, ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను పొందేందుకు మన ఇసుక వాహనం విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఇసుక బుకింగ్‌లో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా కార్యదర్శులు సహకరించాలని ఆదేశించారు. యాప్ లో తలెత్తుతున్న సమస్యలు పై కార్యదర్శులు అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ఈ సాంకేతిక లోపాలను వెంటనే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇసుక రవాణాలో పారదర్శకత కోసమే ఈ విధానాన్ని తీసుకొచ్చామని, సమస్యలను త్వరలోనే అధిగమిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓలు కిషోర్, శ్రీనివాస్, తహసీల్దార్ విట్టల్, హౌసింగ్ ఏఈ, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన తో పాటు కుల ఘనన చెపట్టాలి

- తహసీల్దార్ కి వినతి పత్రం అందజేత



**ఆదిలాబాద్ జిల్లా బోథ్ (డిడి 9 వార్త న్యూస్) :**ఇటీవల కేంద్ర ప్రభుత్వం జనగణన తో పాటు కుల గణన కూడా చేపడతామని క్యాబినెట్ సమావేశంలో తీర్మానించడం జరిగింది

కానీ జనవరి 22న కేవలం జనగణన చేయాలని జీవో జారీ చేయడం విడ్డూరమని సంపూర్ణ కుల గణన చేసి ఎస్సీ ఎస్టీ కులాల ఘననే కాకుండా వాటి ఉప కులాలను కూడా లెక్కిం చాలని అంతేకాకుండా ప్రధానంగా బిసి కులగలను చేపట్టి తామెంతో తమకంత అన్న నినా దం లో భాగంగా సంపూర్ణ కులగలను చేసి రిజర్వేషన్ ఫలాలను దమాష ప్రకారం అంది ంచాలని సోనాల తహసిల్దార్ కు టీపీసీసీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల తహసీల్దార్ కార్యాలయం లో వినతి పత్రం అందించడం జరిగింది.

# మున్సిపల్ పోరుకు యంత్రాంగం సిద్ధం

- రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి
- పారదర్శకంగా విధులకు సిబ్బంది కేటాయింపు

: కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నిజామాబాద్ జిల్లా, 05ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ వేగవంతమైంది. ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా పోలింగ్ సిబ్బందికి సంబంధించి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ గురువారం విజయవంతంగా పూర్తయింది. జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి పర్యవేక్షణలో ఈ ప్రక్రియ సాగింది. ఎన్నికల సంఘం జారీ చేసిన నిబంధనలను అనుసరిస్తూ కంప్యూటర్ ద్వారా సిబ్బందిని ఎంపిక చేశారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సహా బోధన్, ఆర్మూర్, భీమ్‌గల్ మున్సిపాలిటీల్లో విధులు నిర్వహించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బందికి కేటాయింపులు జరిపారు. ప్రక్రియ పారదర్శకంగా సాగేలా కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. ఎన్నికలు సజావుగా సాగేలా క్షేత్రస్థాయిలో సిబ్బందికి అవసరమైన శిక్షణ, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల వేడి జిల్లాలో ముమ్మరం కావడంతో యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ డిప్యూటీ సీఈవో సాయన్న, డీఈవో అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యమే బీజేపీ లక్ష్యం : ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



**నిజామాబాద్ జిల్లా, 05ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** దేశ ఆర్థిక భద్రతతో పాటు ప్రజల ఆరోగ్య భద్రతకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం కంఠేశ్వర్ పాలిటెక్నిక్ కళాశాల గ్రౌండ్‌లో మార్నింగ్ వాకర్స్‌ను కలుసుకుని ఆయన మాట్లాడారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ధైర్యం నింపి, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలతో పేదలకు వైద్యం చేరువ చేసిన ఘనత ప్రధానిదేనని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పాలిటెక్నిక్ గ్రౌండ్ చుట్టూ ఆధునిక వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్?ఛార్జి ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, వివిధ డివిజన్ల అభ్యర్థులు నాగోల్లా లక్ష్మి నారాయణ, న్యాలం రాజు, ఎర్రం సుధీర్, జ్యోతి, డి. సంజీవ్, బూరుగుల వినోద్, బెల్లల్ శశాంక్, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ నగరం 35, 36 వార్డుల్లో కరిపే దంపతుల జోరు

- సింహం గుర్తుతో దూసుకెళ్తున్న అభ్యర్థులు






**నిజామాబాద్ జిల్లా, 05ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో 35, 36 వార్డులలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థులు కరిపే దంపతులు రాజు, జయ లక్ష్మీ తమ ప్రచారంతో డివిజన్లను హోరెత్తిస్తున్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు హారతులు పడుతూ, పూల వర్షం కురిపిస్తూ వారికి ఘనస్వాగతం పలుకుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ వంటి బడా పార్టీలకు ధీటుగా కరిపే దంపతులు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ల మనసు గెలుచుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా మా వార్డులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. రోడ్లు సరిగా లేవు, డ్రైనేజీలు పొంగుతున్నాయి, తాగునీరు అందడం లేదు. ఈ సమస్యలన్నింటికీ చరమగీతం పాడాలనే లక్ష్యంతో మేము మీ ముందుకు వచ్చామని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారం సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఓట్ల కోసం మాయమాటలు చెప్పే వారిని నమ్మకండి. కాంగ్రెస్ నాయకులు వస్తే ఆరు గ్యారంటీలు ఏమయ్యాయని నిలదీయాలని, దొంగ హామీలతో ప్రజలను మోసం చేయడం ఆ పార్టీలకు అలవాటుగా మారిందని వారు మండిపడ్డారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం మెరుగుపరుస్తాం, ప్రజల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. ఈ వార్డుల్లో కరిపే దంపతుల జోరు చూస్తుంటే ప్రత్యర్థి పార్టీలకు ఓటమి భయం పట్టుకుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. అత్యధిక మెజారిటీతో తమను గెలిపించి వార్డుల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు ఓటర్లను వారు అభ్యర్థించారు.

# అంబాటి వీణ శ్రీనివాస్ గౌడ్ కు మహిళల బ్రహ్మరథం



**నిజామాబాద్ జిల్లా, 05ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** మున్సిపల్ ఎన్నికల వేళ నిజామాబాద్ 27వ వార్డులో రాజకీయ వాతావరణం అంబాటి వీణ శ్రీనివాస్ గౌడ్ వైపు మొగ్గు చూపుతోంది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరపున సింహం గుర్తుతో బరిలో ఉన్న ఆమెకు మహిళా లోకం బ్రహ్మరథం పడుతోంది. గురువారం వార్డులో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో మహిళలు ఆత్మీయంగా స్వాగతించి, మద్దతు ప్రకటించడంతో ప్రత్యర్థి పార్టీల్లో గుబులు మొదలైంది. ప్రచారంలో అంబాటి వీణ మాట్లాడుతూ.. మహిళల సంక్షేమం, స్వయం ఉపాధి కల్పనే నా మొదటి ప్రాధాన్యత. వార్డులో తాగునీరు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. గత పాలకుల మోసపూరిత మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని, ఈసారి మార్పు ఖాయమని ఆమె స్పష్టం చేశారు. తనను భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు.

# బోధన్ పట్టణ ప్రగతి కాంగ్రెస్‌తోనే సాధ్యం : ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

- బోధన్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారం హోరు



**బోధన్, నిజామాబాద్ జిల్లా, 05ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం ద్వారా బోధన్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం బోధన్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థుల తరపున సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు వాసుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో బోధన్ మున్సిపాలిటీ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని మండిపడ్డారు. పాలకుల ఉదాసీనత వల్ల పట్టణం అభివృద్ధిలో వెనుకబడిందని, ప్రజలు అనేక అవస్థలు పడ్డారని విమర్శించారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, బోధన్ ముఖచిత్రాన్ని మార్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే బోధన్ పట్టణానికి నవ శోభ వస్తుందని ఆయన పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీ సమస్య లకు శాశ్వత పరిష్కారం, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు, మెరు గైన పారిశుధ్య నిర్వహణ చేపట్టడంతో పాటు విద్యుత్ దీపాలు, పార్కులతో పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని భరోసా ఇ చ్చారు. పట్టణ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే కాం గ్రె స్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓట ర్ల ను అభ్యర్థించారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం : డాక్టర్ రాజ్‌కుమార్



**బోధన్, నిజామాబాద్ జిల్లా, 05ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం క్యాన్సర్ రోగులకు, ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు రాజ్ కుమార్ మాట్లాడుతూ.. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల క్యాన్సర్ మహమ్మారి విస్తరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాధిని తొలి దశలోనే గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేయవచ్చని, ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పొగాకు, మద్యం వంటి అలవాట్లకు దూ రంగా ఉండాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న స్క్రీనింగ్ పరీక్షలను ప్రజ లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సా యి కుమారి, ఆసుపత్రి సిబ్బంది రోజా, స్నేహ, రమణ, సత్యం, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి: ఎంపీడీవో శ్రీనివాస్





**బోధన్, నిజామాబాద్ జిల్లా, 05ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** సాలూర మండలంలోని కొప్పర్తి క్యాంప్ గ్రామ పంచాయతీని గురువారం ఎంపీడీవో శ్రీనివాస్ సందర్శి ంచారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీ లించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను వేగంగా పూర్తి చేయాలని కార్యదర్శి రవిని ఆదేశించారు. కూలీలకు పని కల్పించడంలో జాప్యం చేయరాదని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ నిధుల వినియోగంలో పారదర్శకత అత్యంత ముఖ్యమని, రికార్డులు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు.

## బీజేపీలోకి వలసల జోరు

- ఎంపీ అర్వింద్ సమక్షంలో చేరిన రాజ్ గణేష్ బృందం
- అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపు



**నిజామాబాద్ జిల్లా, 05ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**మున్సిపల్ ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజకీయ వలసలు ఊపందుకున్నాయి. బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. పూర్వ విద్యార్థి పరిషత్ కార్యకర్త రాజ్ గణేష్ సుమారు 300 మంది అనుచరులతో కలిసి ఎంపీ ధర్మపురి అర్వింద్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎంపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ.. రాజ్ గణేష్ గతంలో పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని, ఆయన తిరిగి రావడం శు భపరిణామమని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ముఖ్యంగా అర్బన్ ప్రాంతంలో బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థుల గెలుపు కోసం క్షేత్రస్థాయిలో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్?ఛార్జి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు : అయేషా ఫాతిమా ధ్వజం

- బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు





**బోధన్, నిజామాబాద్ జిల్లా, 05ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ సతీమణి అయేషా ఫాతిమా మండిపడ్డారు. శు క్రవారం బోధన్ బోధన్ పట్టణంలో జడ్పీ చైర్మన్ విట్టల్ అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ పార్టీ కీలక సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజల ఓట్ల కోసం ఆరు గ్యారంటీలు అంటూ ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు చేసిన కాంగ్రెస్, ఇప్పుడు అధికార పీఠం దక్కగానే ప్రజలను గాలికొదిలేసిందని విమర్శించారు. ముఖ్యంగా వృద్ధులకు ఆశ చూపిన నాలుగు వేల పెన్షన్, కళ్యాణ లక్ష్మి తులం బంగారం, మహిళలకు స్కూటీలు వంటి పథకాలు నేటికీ కాగితాలకే పరిమితమయ్యాయని ఆమె ఎద్దేవా చేశారు. ఒంటరి మహిళలు, రైతులు తమకు రావాల్సిన భరోసా కోసం కళ్ళల్లో వత్తులు వేసుకుని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. రాబోయే ఎన్నికల్లో బోధన్ పట్టణంలోని 38 వార్డుల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని, స్థానిక ప్రజలు గులాబీ జెండాకే అండగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు రవీంద్ర యాదవ్ తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి రాక
## నిజామాబాద్‌లో ట్రాఫిక్ మళ్లింపులు



**నిజామాబాద్ జిల్లా, 05ఫిబ్రవరి (డీడీ9 వార్త) :**తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుక్రవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. బర్దిపూర్-కేశపూర్ రోడ్డులో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని, ఇందూరు గడ్డపై పలు అభివృద్ధి పనులను ప్రారంభిం చనున్నా రు. ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకుని జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పోలీసులు పకడ్బందీగా మార్గా లను మళ్లించారు. సభకు వచ్చే వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. డిచ్‌పల్లి ఒ ఆర్మూర్ వైపు నుంచి వచ్చే వాహనాలు ఎన్ హెచ్ - 44 వెంబడి ప్రయాణించి ఏంఎన్ఆర్ గెస్ట్ హౌస్ వద్ద యూ టర్న్ తీసుకోవాలి. వీరికి నారాయణ కాలేజ్ వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించారు. బోధన్ ప్రాంతం నుంచి వచ్చే వాహనాలు అర్సపల్లి జంక్షన్, కొత్త కలెక్టరేట్, కంటేశ్వర్ మీదుగా మాధవ నగర్ బైపాస్ చేరుకుని సుధీర్ రెడ్డి కాలేజ్ పార్కింగ్ స్థలానికి వెళ్లాలి. వర్ని ఒ చందూర్ వైపు నుంచి వచ్చే వాహనాలు పులాంగు జంక్షన్, బోర్గం బ్రిడ్జ్ మీదుగా కేశపూర్ కమాన్ చేరుకుని సుధీర్ రెడ్డి కాలేజ్ వద్దే వాహనాలను నిలపాలి. మాక్లూర్ ఒ నందిపేట్ నుంచి వచ్చే వాహనాలు అడ్రాడ్, ఓడ్డేటిపల్లి మీదుగా త్రిమూర్తి కోల్డ్ స్టోరేజ్ వద్ద పార్కింగ్ చేయాల్సి ఉంటుంది. హైదరాబాద్ నుండి నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ వైపు వెళ్లే సాధారణ ప్రయాణీకుల వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేదని పోలీసులు స్పష్టం చేశారు. అయితే, సభా ప్రాంతానికి వచ్చే వారు తప్పనిసరిగా పోలీసుల సూచనలు పాటించి, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

## ముఖ్యమంత్రి సభకు కట్టుదిట్టమైన భద్రత : సీపీ పి.సాయి చైతన్య








**నిజామాబాద్ జిల్లా, 05ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు జిల్లాలో చేపట్టనున్న పర్యటనను పురస్కరించుకుని అధికార యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. డిచ్‌పల్లి మండలం బర్దీపూర్ శివారులోని కేశపురం వద్ద నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా వేదిక, హెలిప్యాడ్ నిర్మాణం, బారికేడ్ల ఏర్పాటును అధికారులతో కలిసి ఆయన పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, సురక్షితంగా సాగేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సీపీ అధికారులను ఆదేశించారు. ప్రముఖులు కూర్చునే డి-రింగ్ ప్రాంతం, ప్రజల గ్యాలరీలు, అత్యవసర వాహనాల రాకపోకల మార్గాలను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సభకు వచ్చే అశేష జనవాహినిని దృష్టిలో ఉంచుకుని వాహనాల పార్కింగ్‌లో ఎటువంటి గందరగోళం తలెత్తకుండా చూడాలన్నారు. సుమారు 1200 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. క్విక్ రెస్పాన్స్ టీమ్స్, ఫైర్ సర్వీస్, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని సీపీ సూచించారు. ప్రతి అధికారి పూర్తి అప్రమ త్తతతో విధులు నిర్వహించాలి. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆయన దిశానిర్దేశం చేశారు. సీపీ వెంట అదనపు డీసీపీలు బస్వరెడ్డి, రామ్‌చంద్రరావు, ఏసీపీలు ప్రకాష్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, మస్తాన్ అలీ ఇతర పోలీస్ అధికారులు ఉన్నారు.

## సిద్ధాపూర్ ఇసుక పాయింట్‌ను పరిశీలించిన సబ్ కలెక్టర్ వికాస్ మహతో



**బోధన్, నిజామాబాద్ జిల్లా, 05ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, సామాన్యులకు పారద ర్శకంగా ఇసుకను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఇసుక వాహనం ఆన్‌లైన్ విధానం బోధన్‌లో ప్రయోగాత్మకంగా ప్రారంభమైంది. గురువారం బోధన్ మండలం సిద్ధాపూర్ ఇసుక పాయింట్‌ను సబ్ కలెక్టర్ వికాస్ మహతో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా యాప్ పనితీరును పరిశీలించి, ట్రయల్ రన్‌ను ప్రారం భించారు. యాప్ ద్వారా బుక్ చేసుకున్న ఇసుకను సంగం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ట్రాక్టర్ల ద్వారా తరలించే ప్రక్రియను సబ్ కలెక్టర్ పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులు నేరుగా మొబైల్ యాప్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవచ్చని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా తక్కువ ధరకే ఇసుక అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇసుక రవాణాలో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా నిరంతరం నిఘా ఉంటుందని హెచ్చరించారు. యాప్ వినియోగంపై ప్రజలకు, ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన కల్పించాలని సబ్ కలెక్టర్ అధి కారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విట్టల్, ఎంపీడీవో, యాప్ ఆపరేటర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నిఘా నీడలో రికవరీ: బాధితులకు చేరిన బంగారం




**నిజామాబాద్ జిల్లా, 05ఫిబ్రవరి (డీడీ9 వార్త) :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిరంతర నిఘా ఉంటే పోగొట్టుకున్న సొత్తు తిరిగి దక్కుతుందని నిజామాబాద్ పోలీసులు నిరూపి ంచారు. నిజామాబాద్ నగరంలో పోగొట్టుకున్న రూ. 80 వేల విలువైన బంగారాన్ని సీసీ కెమెరాల ఆధారంగా రికవరీ చేసి బాధితులకు అందజేశారు. జనవరి 24న నగరానికి చెందిన ఓ దంపతులు బ్యాంకు పనుల నిమిత్తం వెళ్తుండగా ప్రమాదవశాత్తు తమ వద్ద ఉన్న బంగారాన్ని రోడ్డుపై పోగొట్టుకున్నారు. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన రూరల్ ఎస్హెచ్ఓ శ్రీనివాస్ బృందం, సంబంధిత పరిసరాల్లోని సీసీ కెమెరా దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఆ బంగారం ఓ మహిళకు దొరికినట్లు స్పష్టంగా తేలింది. వెంటనే ఆ మహిళను గుర్తించిన పోలీసులు, ఆమె నుంచి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. గురువారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో బాధితులకు ఆ బంగారాన్ని అప్పగించి, పోలీసుల పనితీరును చాటారు.

## ప్రజా ప్రభుత్వంతోనే పట్టణ ప్రగతి సాధ్యం : ముత్యాల సునీల్ కుమార్



**నిజామాబాద్ ఫిబ్రవరి 05(డీడీ9 వార్త):**ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టాక భీంగల్ పట్టణం అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతోందని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. గురువారం భీంగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. కానీ ఈ ప్రజా ప్రభుత్వం అధికా రంలోకి రాగానే అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందజేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు. భీంగల్ పట్టణానికి ప్రభుత్వం ఇప్పటికే 200కు పైగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, ప్రస్తుతం అవన్నీ వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. భవిష్యత్తులో పట్టణంలోని అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పట్టణ అభివృద్ధి కోసం మురికి కాలువలు, సిసి రోడ్లు, సురక్షిత త్రాగునీటి సదుపాయాల కల్పన కోసం ప్రభుత్వం 54 కోట్ల రూపాయల భారీ నిధులను కేటాయించిందని సునీల్ కుమార్ వివరించారు. అలాగే, విద్యా రంగంలో భాగంగా స్థానిక కేజీబీవీ పాఠశాలను రూ. 40 లక్షలతో ఆధునీకరించి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించినట్లు చెప్పారు. అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని, భీంగల్ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే బాధ్యత తనదని ఆయన హామీ ఇచ్చారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

